## పగిలిన పైప్‌లైన్-పరేషాన్‌లో ప్రజానీకం

**కొండాపూర్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని మల్కాపూర్ చౌరస్తాలో ప్రధాన రహదారి గుండా సరఫరా అవుతున్న మంజీర పైప్‌లైన్ లీకేజి అవుతుండంతో తాగునీరు వృధాగా రోడ్డు పాలవుతోంది. పైప్‌లైన్ లీకేజితో రోడ్డుపై ఏర్పడ్డ గోతుల్లో నీరు నిల్చోవడంతో అటుగా వెళ్లే వాహన చోదకులు పడరాని పాట్లు పడుతున్నారు. ఈ రోడ్డు గుండా పరిశ్రమలకు భారీ వాహనాలు నిత్యం తిరుగాడుతుంటాయి. రోడ్డుపై గుంతల్లో నీరు చేరడంతో ఎక్కడ గుంత ఉందో తెలియక వాహన చోదకులు పరేషాన్ అవుతూ వాహనాలను నడప వలసిన దుస్థితి నెలకొంది. గత కొన్ని రోజులుగా తాగు నీరు వృథాగా రోడ్డు పాలవుతున్నా సంబంధిత అధికారులు తమకేం పట్టనట్లుగా వ్యవహరిస్తుండటం పట్ల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి లీకేజి అవుతున్న పైప్‌లైన్‌లను మరమ్మతు చేయించి నీరు వృథా కాకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.




## ఇంటినుంచి వెళ్లిన మహిళ అదృశ్యం

**సిర్గాపూర్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:**

ఆరేళ్ల క్రితం ఇంటి నుంచి చెప్పాపెట్టకుండా వెళ్లిపోయిన మహిళ ఆచూకి కోసం శనివారం అందచేసిన ఫిర్యామ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెంకట్‌రెడ్డి తెలిపారు. ఎస్ఐ వెంకట్‌రెడ్డి కథనం ప్రకారం...

మండల పరిధిలోని పొట్‌పల్లి గ్రామానికి చెందిన శారద సాయవ్వ (60) భవాని మాత పేరు మీద భిక్షాటన చేసుకుని జీవనం సాగించేది. మతి స్థిమితం అంతంతమాత్రంగా ఉండేదన్నారు. 6 సంవత్సరాల క్రితం ఇంటి నుంచి వెళ్లిపోయిందన్నారు. సాయవ్వ ఆచూకి కోసం బంధువులు, సన్నిహితుల వద్ద వెతికినా ప్రయోజనం లేకపోవడంతో కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అదృశ్యమయిన సాయవ్వ ఆచూకీ తెలిస్తే పోలీసు ఠాణాకు సమాచారం అందించాలని ఎస్ఐ వెంకట్‌రెడ్డి వివరించారు.

# బాబు జగ్జీవన్‌రామ్‌కు ప్రముఖుల నివాళి



నివాళిఅర్పిస్తున్న మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఎమ్మెల్యే



జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, ఎస్పీ పారితోష్‌పంకజ్



జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్

**సంగారెడ్డి మున్సిపాలిటీ, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:**

డా.బాబు జగ్జీవన్‌రామ్ 117వ జయంతిని పురస్కరించుకొని శనివారం సంగారెడ్డిపట్టణంలోని ఆయనవిగ్రహానికి ప్రముఖులు ఘననివాళులు అర్పించారు. తెలంగాణరాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ, సంక్షేమ, సైన్స్ అండ్‌టెక్నాలజీశాఖమంత్రి దామోదర్ రాజనర్సింహ, టిజిఐఐసి చైర్మన్ నిర్మలజగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, జిల్లా ఎస్పీ పారితోష్‌పంకజ్, అదనపుకలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, సంగారెడ్డి శాసన సభ్యులు చింతా ప్రభాకర్, ప్రజా ప్రతినిధులు అధికారులు, డా.బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలువేసి ఆయన సేవలను, త్యాగాలను స్మరించుకున్నారు.

ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ బాబు జగ్జీవన్‌రామ్ స్వతంత్ర సమరయోధుడిగా మాత్రమే కాకుండా స్వాతంత్ర్యానంతరం భారతనిర్మాణంలో అపూర్వమైనసేవలు అందించిన మహనీయుడు అని అన్నారు.

ఈసందర్భముగా జిల్లాకలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ డా.బాబుజగ్జీవన్‌రామ్ ఏపదవిలో కొనసాగినా, ఆపదవికి గుర్తింపుతీసుకొచ్చినవ్యక్తి అన్నారు. నేటితరం విద్యార్థులు స్ఫూర్తిగాతీసుకుని ఆయన అడుగుజాడల్లోనడవాలని పిలుపునిచ్చారు. ఈసందర్భముగా సంగారెడ్డి, కల్వకుంట రోడ్డులో ఏర్పాటుచేసిన డా. బాబు జగ్జీవన్‌రామ్ జయంతిసభలో టిజిఐఐసి చైర్మన్ నిర్మలజగ్గారెడ్డి పాల్గొని మాట్లాడారు. బాబు జగజ్జీవన్‌రామ్ సూచించిన అన్నివర్గాలకు సమన్యాయం అనే మార్గంలోనే రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని తెలంగాణప్రజాప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమపథకాలను ప్రజలకు అందిస్తున్నదని అన్నారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంజయ్య, జిల్లా వెనుకబడినతరగతులశాఖ అధికారి జగదీష్, జిల్లా సాంఘిక సంక్షేమశాఖ అధికారి అఖిలేష్‌రెడ్డి, జిల్లా షెడ్యూల్‌కులాల అభివృద్ధి అధికారి రామాచారి, వివిధ శాఖల అధికారులు, బహుజన సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

**సిద్దిపేట జిల్లాలో ఊరురా, పట్టణాలలో..**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

మాజీ ఉపప్రధాని, డా.బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని శనివారం జిల్లాలోని ఊరూరా, పట్టణాలలో ఘనంగా నిర్వహించారు. జిల్లాలో ప్రభుత్వకార్యాలయాల్లో ఆయనజన్మదిన వేడుకలను అధికారులు ఆధికారికంగా నిర్వహించి అయన చిత్రపటాలకు, విగ్రహాలకు నివాళులర్పించారు. దళిత, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆయన జన్మదినవేడుకలను నిర్వహించి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన దేశానికి, దళితుల అభ్యున్నతి చేసిన సేవలను కొనియాడారు.

**సామాజిక సమానత్వం కోసం పోరాడిన గొప్పవ్యక్తి బాబు జగ్జీవన్‌రామ్: జెపి జిల్లా అధ్యక్షులు శంకర్ ముదిరాజ్..**

బిజెపిఆధ్వర్యంలో జిల్లాకేంద్రంలో జగ్జీవన్‌రామ్ జయంతిని ఘనంగానిర్వహించారు. ఈసందర్భంగా బిజెఅర్ చౌరస్తాలోని జగ్జీవన్‌రామ్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించి అయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పార్టీనాయకులు శ్రీకాంత్‌రెడ్డి, వెంకట్, వీరారెడ్డి, వెంకటేశం, సురేష్, సంతోష్, వేణు, వెంకట్, మహేందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

**నివాళులర్పించిన జిల్లా అదనపు కలెక్టర్..**

జిల్లాకేంద్రంలోని బిజెఅర్‌చౌరస్తాలోని డా.జగ్జీవన్‌రామ్ విగ్రహానికి జిల్లా అదనపుకలెక్టర్ అబ్దుల్ హమీద్, అడిషనల్ డిసిపి అడ్మిన్ సుభాష్‌చంద్రబోస్, డిడబ్ల్యూఓ లక్ష్మీకాంత్ రెడ్డి, తహసీల్దార్ సలీంలు ఘననివాళులర్పించారు.

**కాంగ్రెస్ అధ్వర్యంలో..**

కాంగ్రెస్‌పార్టీ పట్టణ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు) అధ్వర్యంలో డా.బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ, సాకి అనంద్, పూజల గోపికృష్ణ, బొమ్మలయాదగిరి, ముద్దం లక్ష్మి, గంప మహేందర్‌రావు, కలీం, సతీష్, అంజయ్య, షాబుద్దీన్, రజిని, సన భవాని పాల్గొన్నారు.

**జహీరాబాద్‌లో..**

**-నివాళి అర్పించిన ఎమ్మెల్యే మాణిక్‌రావు**

**జహీరాబాద్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:**

డా.బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని పట్టణంలోని పస్తాపూర్‌లో బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహంవద్ద ఘనం గా జరుపుకున్నారు. విగ్రహానికి ఎమ్మెల్యే ఘనంగా నివాళి అర్పించారు. కార్యక్రమంలో న్యాల్‌కల్‌మండల మాజీజడ్పిటిసి సభ్యులు బోడ స్వప్నభాస్కర్, పాక్స్ చైర్మన్ మచ్చేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ తంజీమ్ నాయకులు నామ రవికిరన్, మాజీ పట్టణ అధ్యక్షులు యాకూబ్, మోహిద్దీన్, మొగుడంపల్లి మండల మాజీ సర్పంచ్ ఫోరం అధ్యక్షులు సురేష్ మాజీసర్పంచ్ విజయ్, జగదీష్, దేవదాస్, యువనాయకులు మిథున్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజల గుండె చప్పుడు బిఆర్ఎస్ పార్టీ

**-25 ఏళ్ల ప్రస్థానం ఈనెల 27న మరో అద్భుతం**

**-ఐదు రోజులు పది జిల్లాల ముఖ్య నేతలతో కెసిఆర్ సమీక్ష**



సమీక్షాసమావేశంలో మాట్లాడుతున్న మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్

**మర్కుక్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:**

తెలంగాణ ప్రజల గుండెచప్పుడుగా నిలిచిన బిఆర్ఎస్ పార్టీ 25 ఏళ్ల ప్రస్థానం సందర్భంగా ఈనెల 27న వరంగల్‌లో నిర్వహించే అతిపెద్ద సభగా సక్సెస్ కావాలని మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఉమ్మడి పది జిల్లాల ముఖ్య నేతలకు సూచించినట్లు సమాచారం. 25 ఏళ్ల బిఆర్ఎస్ పార్టీ సిల్వర్‌జూబ్లీ భారీ బహిరంగసభ లక్షలాదిమందితో సక్సెస్ అయ్యేవిధంగా చేయటం బిఆర్ఎస్ ముఖ్యనేతల బాధ్యత అని తెలిపారు. గత ఐదురోజులుగా మండలపరిధిలోని ఎర్రవల్లి కెసిఆర్ వ్యవసాయక్షేత్రంలో సమీక్షాసమావేశాలు నిర్వహించగా శనివారం ఖమ్మం, మహబూబ్‌నగర్, నల్లగొండ ఉమ్మడిజిల్లాల ముఖ్యనేతలతో సమీక్షాసమావేశం నిర్వహించారు. 60 ఏళ్ల ఆకాంక్షలకు ప్రతిరూపంగా 2001 ఏప్రిల్‌లో ఆవిర్భవించిన బిఆర్ఎస్ అలుపెరుగని పోరాటాలతో తెలంగాణరాష్ట్ర ఏర్పాటు కలను సాకారం చేసిందన్నారు. 2014 నుంచి పదేండ్ల సుపరిపాలనతో తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే దిక్సూచీగా నిలిపినట్లు కెసిఆర్ పేర్కొన్నారు. 14 ఏళ్ల ఉద్యమం, పదేండ్ల సుపరిపాలన సందర్భంగా ఈనెల 27న బిఆర్ఎస్ రజతోత్సవ మహాసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, మాజీమంత్రులు సిహెచ్.లక్ష్మారెడ్డి, ఎస్.నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, పువ్వాడ అజయ్, జగదీష్ రెడ్డి, ఎమ్మెల్సీలు నవీన్‌కుమార్‌రెడ్డి, కోటిరెడ్డి, ఎమ్మెల్యేలు విజయుడు, ముఖ్యనేతలు అంజయ్య యాదవ్, రాంమోహన్‌రెడ్డి, పట్నం నరేందర్‌రెడ్డి, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, మర్రి జనార్ధన్‌రెడ్డి, గువ్వల బాలరాజు, జైపాల్‌యాదవ్, రావుల చంద్రశేఖర్‌రెడ్డి, డాక్టర్ ఆంజనేయులు గౌడ్, హనుమంతునాయుడు, గట్టు యాదవ్, కందుల ఉపేందర్‌రెడ్డి, సండ్ర వెంకటవీరయ్య, బానోత్ మదన్‌లాల్, బానోత్ హరిప్రియనాయక్, రేగా కాంతారావు, నాగేశ్వరరావు, వనం వెంకటేశ్వరరావు, లింగాల కమల్‌రాజ్, రమావత్ రవీంద్రకుమార్, నోముల భరత్, కసుకుంట్ల ప్రభాకర్, చిరుమర్తి లింగయ్య, కంచర్ల భూపాల్‌రెడ్డి, నల్లమేతు భాస్కరరావు, బొల్లం మల్లయ్య యాదవ్, బడుగుల లింగయ్యయాదవ్, విజయసింహారెడ్డి, జోగినిపల్లి సంతోష్‌కుమార్, ఆశన్నగారి జీవన్‌రెడ్డి, గ్యాదరి బాలమల్లు, కల్వకుంట్ల వంశీధర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## కోర్టులో పెండింగ్ కేసుల పరిష్కారానికి చర్యలు

**-హైకోర్టు న్యాయమూర్తులు సుధా, అనిల్ జూకంటి**



అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టును ప్రారంభిస్తున్న హైకోర్టు న్యాయమూర్తులు

**జహీరాబాద్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:**

సంగారెడ్డి జిల్లా నియోజకవర్గ కేంద్రమైన జహీరాబాద్ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టును శనివారం హైకోర్టు న్యాయమూర్తులు సుధా, అనిల్ జూకంటిలు ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో న్యాయమూర్తులు సుధా, జూకంటి అనిల్‌లు మాట్లాడుతూ జిల్లాలో 4500 వరకు కేసుల పెండింగ్‌లో ఉన్నాయని జిల్లా న్యాయమూర్తి భవాని చంద్ర పేర్కొనట్లు, పెండింగ్ కేసుల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలోని జిన్నారంకు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు మంజూరు అయిందని పేర్కొన్నారు. పార్కింగ్ సదుపాయం ఇబ్బందిగా ఉందని బార్ అసోసియేషన్ అధ్యక్షులు గోపాల్ న్యాయమూర్తుల దృష్టికితీసుకుపోగా తగుచర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు న్యాయమూర్తులు ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లాకలెక్టర్ వల్లూరు క్రాంతి, ఎస్‌పి పారితోష్ పంకజ్, న్యాయమూర్తి సూరి కృష్ణ, న్యాయవాదులు దిగంబర్‌జోషి, అశోక్ పాటిల్, పాండురంగారెడ్డి, దత్తురెడ్డి, ప్రతాపరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా బియ్యం తరలిస్తున్న లారీ సీజ్

**చౌటకూరు, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:**

గుట్టుచప్పుడు కాకుండా రేషన్‌బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న తారీని శుక్రవారం రాత్రి మండల పరిధిలోని తాడ్దానిపల్లి టోల్ ప్లాజా వద్ద పట్టుకున్నట్లు ఎస్ఐ పాటిల్ క్రాంతికుమార్ పేర్కొన్నారు. ఎస్ఐ కథనం ప్రకారం...కెఎ 38ఏ 4584, జిఏ 8వై 8776 లారీల్లో అక్రమంగా తరలిస్తున్న 35లక్షల 40వేల విలువగల 550క్వింటాళ్ల రేషన్‌బియ్యం పట్టుకుని సీజ్ చేశామన్నారు. హైద్రాబాద్ నుంచి మహారాష్ట్రలోని నాందేడ్ మీదుగా గుజరాత్‌కు అక్రమబియ్యం తరలిస్తున్నట్లు గుర్తించామన్నారు.





















# కొకైన్ తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

**-10.30 గ్రాముల కొకైన్ స్వాధీనం**

**జహీరాబాద్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** ఓ ప్రయివేటు ట్రావెల్స్ బస్సులో అక్రమంగా కొకైన్ తరలిస్తున్నవ్యక్తిని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పోలీసులు అదుపులోకి తీసుకుని 10.30గ్రామాలు కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నారు. శనివారం జాతీయ రహదారి చిరాగ్‌పల్లి చెక్ పోస్టు వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న తరుణంలో ఓ ప్రయివేటు ట్రావెల్స్ బస్సును తనిఖీ చేయగా డి.చంద్రశేఖర్ (34) వద్ద కొకైన్ ఉన్నట్లు గుర్తించి అదుపులోకి తీసుకుని అరెస్టు చేశామన్నారు.

# రేషన్‌దుకాణం తనిఖీచేసిన డిప్యూటీ తహసీల్దార్

**న్యాల్‌కల్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** మండల పరిధిలోని హుసెల్లి గ్రామంలోని రేషన్ దుకాణాన్ని శనివారం డిప్యూటీ తహసీల్దార్ రాజిరెడ్డి తనిఖీ చేశారు. సన్నబియ్యం పంపిణిలో ప్రజలకు ఇబ్బందులు కల్గించకుండా సక్రమంగా బియ్యంను సరఫరా చేయాలని డీలర్‌ను ఆదేశించారు. సమయ పాలన పాటించాలని డీలర్‌కు సూచించారు. ఉదయం, సాయంత్రం రెండు పర్యాయాలు రేషన్ దుకాణాన్ని తెరిచి ఉంచి ప్రజలకు బియ్యం సరఫరా చేయాలని రేషన్ డీలర్లకు సూచించారు.





























































